


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కూడా ఓటర్లకు డబ్బులు ఇచ్చి ఓట్లు వేయించుకోవాలని అధికార పార్టీ ప్రయత్నం నీచమైన చర్య. ప్రభుత్వ వైఫల్యాలపై విస్తృత ప్రచారం ద్వారా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# నా పయనం టిడిపితోనే ..

## ఊహాగానాలకు చెక్ పెట్టిన వంగవీటి రాధాకృష్ణ




**యువగళం పాదయాత్రలో పాల్గొన్న వంగవీటి**
**ఖంగుతిన్న అధికార పార్టీ**
**వికటించిన వైసీపీ ప్రచారాలు**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్రలో మంగళవారం వంగవీటి రాధాకృష్ణ పాల్గొన్నారు. వంగవీటి రాధాకృష్ణ రాజకీయ పయనంపై ఇటీవలికాలంలో పలు రకాల ఊహాగానాలు సామాజిక మాధ్యమాలలో చోటుచేసుకున్నాయి. యువగళం పాదయాత్రలో పాల్గొనటం ద్వారా వంగవీటి తనపై సాగుతున్న ప్రచారాలకు ' చెక్ ' పెట్టారు. తన రాజకీయ పయనం తెలుగుదేశం పార్టీ తోనే అని స్పష్టమైన సంకేతం పంపారు. దీంతో వంగవీటిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అధికార పార్టీ ఖంగుతిన్నది. గత కొంతకాలంగా వంగవీటి మౌనంగా వుండటం పలు ఊహాగానాలకు ఆస్కారం ఇచ్చింది. తాజా పరిణామంతో వంగవీటి ఇప్పటివరకు వ్యూహాత్మకంగానే మౌనం పాటించారన్న విషయం స్పష్టమయింది. దివంగత వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా అధికార పార్టీ నాయకులు నానా హంగామా సృష్టించారు. తన తండ్రికి నివాళి అర్పించే కార్యక్రమంలోనూ రాజకీయాలు చోటుచేసుకోవటం పట్ల వంగవీటి రాధాకృష్ణ కలత చెందారు. వంగవీటి రాధాకృష్ణ ను తెలుగుదేశం పార్టీ నుంచి దూరం చేసేందుకు కొంతమంది అధికార పార్టీ నాయకులు విఫల యత్నం చేశారు. 11లో

# బోగస్ ఓటు నమోదు చేసినా, వేసినా శిక్షార్హులే

## చంద్రబాబు హెచ్చరిక



- బోగస్ ఓట్లపై పోలీసు కేసులు పెట్టాలి
- కేంద్ర ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేయాలి
- మూడుచోట్లా అభ్యర్థులు గెలిచి తీరాలి
- టెలీకాన్ఫరెన్స్ లో పార్టీ నాయకులకు చంద్రబాబు సూచన

రాష్ట్రంలో మూడు స్థానాలకు జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో అక్రమాలకు అలవాటు పడిన వైసీపీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూడా అక్రమాలకు తెరతీసిందని ఆయన అన్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో వేల సంఖ్యలో బోగస్ ఓట్లను నమోదు చేయడం ద్వారా ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని వైసిపి కుట్రలు చేస్తోందని చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు బయట పడ్డాయని పట్టభద్రులు కాని వారిని ఓటర్లుగా చేర్చడం, ఇతర ప్రాంతాల వారికీ ఈ ప్రాంతాల్లో ఓటు రాయించడం వంటి నీచమైన చర్యలకు వైసిపి పాల్పడుతుందని చంద్రబాబు అన్నారు. ఇలా దొంగ ఓట్లు చేర్పించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో పాటు, అర్హత లేకపోయినా తప్పుడు పత్రాలతో ఓట్లు పొంది ఓటు వేసే వాళ్లు కూడా శిక్షార్హులు అవుతారని 11లో



గంజాయిబ్యాచ్‌ని అరికట్టేసాం!
మహిళల రక్షణలో మనమే ఫస్ట్!
మనమే ఫస్ట్!చెల్లెమ్మా!



# వక్ఫ్ బోర్డుకు జుడీషియల్ అధికారాలు

## నారా లోకేష్ హామీ

- ముస్లిం లకు మేలు చేసింది టిడిపియే
- అధికారంలోకి రాగానే రద్దయిన పథకాల పునరుద్ధరణ
- గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు
- రిజర్వేషన్ ల కోసం పోరాటం కొనసాగింపు
- ముస్లిం ప్రతినిధుల ముఖాముఖీ లో లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే వక్ఫ్ బోర్డును బలోపేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం బోర్డుకు జుడీషియల్ అధికారాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరు నియోజకవర్గం కలికిరి ఇందిరమ్మనగర్ విడిది కేంద్రంవద్ద మంగళవారం లోకేష్ ముస్లిం ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రతినిధులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. బిజెపితో పొత్తు వున్నప్పటికి టిడిపి హయాంలో మైనారిటీలపై ఏనాడూ దాడులు, ఇబ్బందులకు గురిచేయటం వంటి కార్యక్రమాలు జరుగలేదని లోకేష్ చెప్పారు. మైనారిటీలలో పేదరికం వుండకూడదు అనే లక్ష్యంతో మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జగన్ హయాంలో ఆ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటమేగాక, రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య వంటి పథకాలను నీరుగార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో మసీదులు, ఈద్గాల అభివృద్ధికి నిధులు కేటాయించటంతో పాటు, షాదీఖానాల నిర్మాణం, ఖబర్స్తాన్ లను అభివృద్ధి చేసినట్లు వివరించారు. 11లో

చైతన్యరథం

https://www.telugudesam.org/

# యువనేత రాకకోసం రోడ్లపై బారులు తీరిన జనం

- పీలేరు నియోజకవర్గంలో మూడవ రోజు విశేష స్పందన
- యువనేతను కలవనీయకుండా కళాశాల గేట్లకు తాళాలు
- టిడిపిలో చేరిన నేతలపై తప్పుడు కేసులు... వేధింపులు



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 37వరోజు (మంగళవారం) పీలేరు నియోజకవర్గం కలికిరి ఇందిరమ్మనగర్ నుంచి ప్రారంభమైంది. తనను కలిసేందుకు వచ్చిన అభిమానులను నిరాశపర్చకుండా సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో భాగంగా ఫోటోలు దిగుతున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఉదయం 8గంటలకే విడిది కేంద్రం వద్ద అభిమానులు క్యూకట్టారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి సెల్ఫీ ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు, అభిమానులు ఆనందం వ్యక్తంచేశారు. ఇందిరమ్మనగర్ విడిది కేంద్రం నుంచి మంగళవారం నాడు పాదయాత్రకు బయలుదేరేముందు ముస్లింలతో యువనేత సమావేశమై వారి సాదకబాధలు విన్నారు. దారిపొడవునా జనం యువనేతకు నీరాజనాలు పలికారు. విజయవాడకు చెందిన పార్టీ నేత వంగవీటి రాధ యువనేతను కలిసి సంఘీభావంగా కొంతసేపు పాదయాత్రలో పాల్గొన్నారు. భోజన విరామానంతరం యువనేత పాదయాత్రలో అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. గంధబోయినపల్లి,



బీదవారిపల్లిలో జనం యువనేతను చూసేందుకు బారులు తీరారు. యువనేత గ్రామాల్లో ప్రవేశించగానే యువతీయువకులు కేరింతలు కొడుతూ బాణాసంచా కాలుస్తూ నినాదాలు చేశారు. చింతపర్తిలో యువనేతకు ఘనస్వాగతం లభించింది. దారిపొడవునా పూలవర్షం కురిపించారు.

యువనేతను కలవకుండా అడుగడుగునా అడ్డంకులు!

యువనేత లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి జగన్మోహన్ రెడ్డికి వెన్నులో వణుకుపుడుతోంది. పాదయాత్ర పొడవునా వందలాదిమంది పోలీసులను మొహరించి యుద్ధ వాతావరణాన్ని సృష్టించడమేగాక సరికొత్త కుట్రలకు తెరలేపారు. సోమవారంనాడు కలికిరిలో యువనేతకు భారీఎత్తున స్వాగతం పలికి టిడిపిలో చేరిన సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డిపై కక్షసాధింపు చర్యలకు దిగారు. నిన్న కలికిరిలో పర్యటన సందర్భంగా బాణాసంచా కాల్చారంటూ పీలేరు ఇన్ చార్జి కిషోర్ కుమార్ రెడ్డి, కలికిరి సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డి, మరికొందరిపై పోలీసులు కేసులు నమోదుచేశారు. పాదయాత్ర సందర్భంగా పెద్దఎత్తున విద్యార్థులు, యువకులు యువనేతను కలస్తుండటంతో అడ్డుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. మంగళవారం నాటి



పాదయాత్ర దారిలో విద్యార్థులు యువనేతను కలవకుండా కట్టడి చేసేందుకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజి, జెఎన్ టియు ఇంజనీరింగ్ కాలేజి, ఉమెన్స్ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాళ్లకు పోలీసులు నోటీసులు జారీచేశారు. పాదయాత్ర సమయంలో విద్యార్థులను బయటకు వదిలితే క్రిమినల్ కేసులు పెడతామని నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాలిటెక్నిక్ కాలేజ వద్ద 100మంది పిల్లలు లోకేష్ ను కలిసేందుకకు బయటకు వచ్చారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ హడావిడిగా వచ్చిన పిల్లలను లోపలకు తీసుకెళ్లి తాళాలు వేశారు.

యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

బయటకు చెప్పుకోలేం... మా సమస్యలు పరిష్కరించండి

-భోజన విరామ సమయంలో లోకేష్ ను కలిసిన కానిస్టేబుల్

కానిస్టేబుల్ (కలికిరి): వాండ్లపల్లిలో భోజన విరామ సమయంలో యువనేతను ఓ కానిస్టేబుల్ కలిసి తమ బాధలను విన్నవించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక



20నెలలుగా టిఎ, డిఎలు లేవు. మూడు సరెండర్ లీవులు పెండింగ్ లో ఉన్నాయి. మొత్తం ప్రభుత్వం నుంచి 1.70లక్షల వరకు రావాల్సి ఉంది. ప్రైవేటుగా 4రూపాయల అప్పుతెచ్చి పిల్లలను చదివించుకుంటున్నాను. వైసిపి ప్రభుత్వం వచ్చాక కానిస్టేబుల్ పోస్టులు భర్తీచేయకపోవడంతో పనిభారం విపరీతంగా పెరిగిపోయింది. లోన్ కు దరఖాస్తు చేస్తే నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయి. మా సమస్యలు బయటకు చెబితే ఉద్యోగంలో ఉండనివ్వరు. టిడిపి



అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

టిడిపి ప్రభుత్వంలో పనిచేశానని ఉద్యోగం నుంచి తీసేశారు! సహదేవ, గ్యారంపల్లి, కెవిపల్లి మండలం: నేను టిడిపి ప్రభుత్వ హయాంలో సంఘమిత్రగా పనిచేశాను. వైసిపి ప్రభుత్వం వచ్చాక నన్ను నిష్కారణంగా తొలగించారు. నాకు ఇద్దరు పిల్లలు. ఇద్దరూ బి.టెక్ చదువుతున్నారు. వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందడం లేదు. నాకున్న ఎకరం పొలంలో టమోటా పంట వేశాను. ధరల్లేక లక్షరూపాయల నష్టం వచ్చింది. మా కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏ స్కీమ్ కూడా అందడం లేదు.











# వక్ఫ్ బోర్డుకు జుడీషియల్ అధికారాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉర్దూ యునివర్సిటీ ఏర్పాటు చేయటంతో పాటు మౌజమ్, ఇమామ్ లకు గౌరవేతనం ఇచ్చిన టిడిపికే దక్కుతుందన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ప్రస్తుతం ఒక్క లోన్ కూడా ఇవ్వటం లేదని చెప్పారు. జగన్ హయాంలో మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. అబ్దుల్ సలాం కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునేలా చేయటం, ఇబ్రాహీం ను నడిరోడ్డుపైనే హత్య చేయటం., హాజీరా అనే యువతి ని హతమార్చటం, మిస్బా అనే విద్యార్థిని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేయటం, వంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పటికి, మైనారిటీ కమిషన్ ఛైర్మన్ ఇక్బాల్ అహమద్ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దూదేకుల కులానికి చెందిన వారికి బీసీ సర్టిఫికేట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తున్నదని చెప్పారు. టిడిపి అధికారంలోకి రానే సెల్ ఫోన్ బటన్ నొక్కగానే సర్టిఫికేట్ వచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. ముస్లిం రిజర్వేషన్ ల కోసం వైసీపీ పోరాడటం లేదని, ప్రతిపక్షంలో వున్నప్పటికి టిడిపి డిల్లీ స్థాయిలో పోరాడుతున్నదని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇస్లామిక్ బ్యాంకును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ పారిశ్రామిక క్లస్టర్ లను ఏర్పరచి ముస్లిం లకు ప్రత్యేకంగా భూములు కేటాయిస్తామని చెప్పారు. గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక బోర్డును ఏర్పాటు చేయనున్నట్టు లోకేష్ వెల్లడించారు.

# బోగస్ ఓటు నమోదు చేసినా, వేసినా శిక్షార్హులే

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు అన్నారు. బోగస్ ఓట్లపై స్థానిక పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదులు చేయడంతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం వరకు ఫిర్యాదులు పంపి చర్యలు కోరాలని పార్టీ నేతలకు చంద్రబాబు నాయుడు సూచించారు. ఈ నెల 13 తేదిన జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లు, బాధ్యులతో చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓ పక్క బోగస్ ఓట్లు, మరో పక్క ప్రలోభాలతో ఎన్నికల్లో గెలవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, వీటిని సమర్థవంతంగా అడ్డుకోవాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూడా ఓటర్లకు డబ్బులు ఇచ్చి ఓట్లు వేయించుకోవాలని అధికార పార్టీ ప్రయత్నం నీచమైన చర్య అని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై విస్తృత ప్రచారం ద్వారా తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని చంద్రబాబు నేతలకు సూచించారు. కొన్ని సందర్భాల్లో ఓటర్ల రెండో ప్రాధాన్య ఓటు కీలకంగా మారుతుందని, ఆ ఓటు టీడీపీ అభ్యర్థికే పడేలా చూడాలని చంద్రబాబు అన్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కారణంగా గ్రామ స్థాయి వరకు ప్రచారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి.చిరంజీవి రావు, తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిల గెలపుకోసం పార్టీ నేతలు, ఇంచార్జ్ లు శక్తి వంచన లేకుండా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

# నా పయనం టిడిపితోనే ..



(మొదటి పేజీ తరువాయి)

కొద్దిరోజుల క్రితం వంగవీటి జనసేన పార్టీలో చేరనున్నారని ప్రచారం చేయటమేగాక, అందుకు ముహూర్తం సైతం నిర్ణయించి సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేశారు. అయితే ఆ ప్రచారంలో అధికార పార్టీ నాయకుల హస్తం వున్నదన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కోస్తా రాజకీయాలలో ఒక బలమైన శక్తిగా వున్న వంగవీటిని మచ్చిక చేసుకునేందుకు అధికార పార్టీ పలు ప్రయత్నాలు చేసింది. అధికార పార్టీలో నున్న వంగవీటి మిత్రులు కొడాలి నాని, వంశీ వంటి వారు వంగవీటిని టిడిపికి దూరం చేసేందుకు శాయశక్తులా ప్రయత్నం చేశారు. వంగవీటికి కోస్తాజిల్లాలలో మంచి పట్టు వున్నది. సామాజిక వర్గ పరంగానే కాకుండా తన తండ్రి వంగవీటి రంగా అనుచరులు, వారి కుటుంబాలు అన్నీ రాధాకృష్ణ కు అండగా నిలిచాయి. రాజకీయాలతో నిమిత్తం లేకుండా వంగవీటి రాధాకృష్ణ ఒక బలమైన నాయకునిగా వున్నారు. తన తండ్రి ఆశయ సాధన తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని భావించి వంగవీటి రాధాకృష్ణ అదే బాటలో పయనిస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. రాజధాని అమరావతి పరిరక్షణకోసం జరుగుతున్న ఉద్యమంలోనూ రాధాకృష్ణ స్వయంగా పాల్గొన్నారు. ఆందోళన చేస్తున్న రైతులు, మహిళలకు సంఘీభావం తెలిపారు. అమరావతి రైతాంగం వంగవీటికి నీరాజనం పట్టారు. తాజాగా యువగళం పాదయాత్రలో పాల్గొనటం ద్వారా వంగవీటి రాధాకృష్ణ టిడిపి వర్గాల్లో జోష్ నింపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ తరుణంలో వంగవీటి రాధాకృష్ణ క్రియాశీలం కావటం మరింత ప్రయోజనం చేకూర్చగలదని భావిస్తున్నారు.



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా మంగళవారం ప్రైవేటు విద్యా సంస్థలలో ప్రచారం నిర్వహిస్తున్న బొబ్బిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ బేబి నాయన, పార్టీ నాయకులు రౌతు రామ్మూర్తి, అల్లాడ భాస్కరరావు, ఆర్. శరత్‌బాబు, జి. శ్రీనివాసరావు, వి.సత్యనారాయణ, వి. నాగరాజు తదితరులు.



ఎమ్మెల్సీ రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతుగా మంగళవారం సీఎస్ పురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కనిగిరి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు తదితరులు.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వంలో ఆసుపత్రులలో అరకొర వైద్య సదుపాయాలు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు అభివృద్ధికి నోచుకోలేకపోవడమే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవ్వడానికి కారణం.

- బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్యే

## చిరంజీవిరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : గుత్తుల సాయి



రాజాం నియోజకవర్గం రేగిడి మండలం చినసర్లాంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎచ్చెర్ల, రాజాం నియోజక వర్గాల పరిశీలకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి గుత్తుల సాయి కోరారు. ఈ కార్యక్రమంలో రేగిడి మండల పార్టీ అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, వావివలస ప్రెసిడెంట్ పి. రామినాయుడు, టీడీపి రాష్ట్ర తూర్పు కాపు సాధికార కమిటీ డైరెక్టర్ మహేశ్వరరావు, సర్పంచ్ గురవన రమేష్, బాలమురళి, వావిలపల్లి నాగభూషణరావు, ఉంగరాడ సర్పంచ్ బుజంగారావు గురవాన ధనుంజయరావు, అంబఖండి సర్పంచ్ గోవిందరావు, మజ్జి శ్రీనివాసరావు, అంబళ్ల సత్యం నాయుడు,డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి చిరంజీవిరావును గెలిపించాలి



గ్రామంలోని పట్టభద్రుల.ఉద్యోగుల ఇంటింటికి తిరిగి ఓట్లు అడుగుతూ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం కున జమ్మనపేట గ్రామంలో మండల టిడిపి నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమావేశం అయ్యారు.

## వేపాడ చిరంజీవిని శాసనమండలికి పంపాలి : కొండ్రు మురళి



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాజాంలో గల సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి,మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు,కాలేజీలు ఉద్యోగులను గ్రాడ్యుయేట్ ఓటర్స్‌ను, న్యాయవాదులను కలిసి ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్.వేపాడ చిరంజీవి రావుకు మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి వేసి శాసన మండలికి పంపించాలని కోండ్రు మురళీమోహన్ కోరారు. రాజాం కోర్టు సముదాయంలో జూనియర్, సీనియర్ న్యాయవాదులతో కలిసి కోండ్రు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగాన్ని న్యాయ వాదులు అడ్డుకోవాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రశ్నించే వారిపై అక్రమకేసులు దాడులు చేయించి రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వైసీపీకి గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజల తరపున పోరాడేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది అని వారికి న్యాయవాదులు అండగా నిలవాలి అని కోండ్రు విజ్ఞప్తి చేశారు.

## మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికే పట్టం

- బోగస్ ఓటర్ల భరతం పడతాం
- ఓట్లు కొనేందుకు వైకాపా కుట్ర



సుధాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

వైకాపా నేతలు ఎన్ని అక్రమాలకు పాల్పడినా, మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకే ఓటర్లు పట్టం కట్టడం ఖాయమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 13న రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. టిడిపి అభ్యర్థులుగా తూర్పు రాయలసీమలో డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్, పశ్చిమ రాయలసీమలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఉత్తర ఆంధ్రలో డాక్టర్ వేపాడ చిరంజీవి రావు పోటీ చేస్తున్నారని తెలిపారు. వైకాపా నేతలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా పట్టభద్రులు టిడిపి అభ్యర్థులకు అండగా నిలుస్తారని చెప్పారు. జగన్ పాలన వల్ల నష్ట పోయిన ఉద్యోగులు, టీచర్లు, నిరుద్యోగులు టిడిపికి అండగా ఉన్నారని చెప్పారు. అయితే వైకాపా నాయకులు దొంగ ఓట్లు, నకిలీ ఓట్లు వేయించుకుని గెలవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిం చారు. అలాంటి వారిని పట్టుకుని కేసులు పెట్టడానికి టిడిపి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నా రని ఆయన చెప్పారు. ఓటుకు ఐదు పది వేల రూపాయలు ఇవ్వడానికి వైకాపా నేతలు సిద్ధమవుతున్నారని చెప్పారు. ఎర్ర చందనం స్మగ్లర్లు, ఇసుక మాఫియా రంగంలోకి దిగి ఓట్లను కొనడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని చోట్ల వైకాపా నేతలు టీచర్లు, ఉద్యోగులను బెదిరించి ఓట్లు వేయించు కోవడానికి చూస్తున్నారని చెప్పారు. అయితే పట్టభద్రులు ఇలాంటి చౌకబారు ఎత్తుగడలను లొంగరని చెప్పారు. తిరుపతిలో ఒక ఇంటిలో 38 దొంగ ఓట్లు, మరో ఇంటిలో 30 నకిలీ ఓట్లు బయట పడ్డాయని చెప్పారు. అలాగే ఇప్పటి వరకు దాదాపు 3000 వేలకు పైగా నకిలీ ఓట్లను గుర్తించామని చెప్పారు. కొన్ని చోట్ల వైకాపా నాయకులు ఐదు, పదవ తరగతి చదివిన వారిని కూడా ఓటర్లుగా నమోదు చేయించారని తెలిపారు. బోగస్ ఓట్లను వెలికి తీసి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వారి భరతం పడతామని చెప్పారు. వైకాపా అరాచకాలను అడుగడుగునా అడ్డుకోవడానికి టిడిపి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎక్కడికి వెళ్ళినా ఓట్లు ఉన్న పట్టభద్రులు టిడిపి పట్ల ఆదరణ చూపుతున్నా రని సుధాకర్ రెడ్డి చెప్పారు.

## ప్రజల సమస్యలపై తోట త్రిమూర్తులకు చిత్తశుద్ధి లేదు : వేగుళ్ళ

మండపేట ప్రజల సమస్య లపై తోట త్రిమూర్తులుకి చిత్తశుద్ధి లేకపోవడంతోనే తాపేశ్వరం - ద్వారపూడి రోడ్డు పనులు కాలయాపన చేస్తున్నారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ధ్వజ మెత్తా రు. ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు నెలలో ధర్న అని ముందు రోజు చెప్పితే తర్వాత రోజు నన్ను గంగవరం



పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లరని ఆయన అన్నారు. పైగా పనులు చేస్తుంటే నేనేదో చిల్లర రాజకీయాలు చేస్తున్నానని, మూడు నెలల్లో పండగకు పూర్తవుతదన్న రోడ్డు పనులు ఈ రోజుకి కూడా అవ్వలేదని ఆయన అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

టీడీపీప్రభుత్వం గతంలో చిత్తూరుజిల్లాకు తీసుకొచ్చిన డిక్సన్, సెల్ కాన్ పరిశ్రమల్ని జగన్ తన సొంత జిల్లా కడపకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ జిల్లాకు మాత్రం నష్టం కలుగజేస్తున్నాడు.
- ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు



# విశాఖ గ్లోబల్ సమ్మిట్.. ముమ్మాటికీ ఫేక్ సమ్మిట్



అమర్నాథ్ రెడ్డి, మాజీ మంత్రి

గతంలో దావోస్ లో 4కంపెనీలతో ఉత్తుత్తి ఒప్పందాలు చేసుకున్న జగన్ రెడ్డి, ఇప్పుడు విశాఖ గ్లోబల్ సమ్మిట్ లో తనబినామీల కంపెనీలతో ఉత్తుత్తి ఒప్పందాలకే పరిమితమయ్యాడు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి, ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించడం అంటే .. కోడినుంచి గుడ్డువస్తుంది.. గుడ్డు పిల్లవుతుంది అని కథలు చెప్పినంత తేలికకాదు. రూ.లక్ష మూలధనంతో ప్రారంభమైన ఇండోసోలార్ సంస్థ, రూ.76వేలకోట్ల పెట్టుబడి ఎలా పెడుతుందో ముఖ్యమంత్రి, మంత్రి అమర్నాథ్ చెప్పాలి. "అధికారంలోకి వచ్చాక 4ఏళ్లపాటు నిద్రపోయిన జగన్మోహన్ రెడ్డి, ఆయనప్రభుత్వం ఇప్పుడు మేల్కొని ఆదరాబాదరాగా విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ తో రా ష్ట్రానికి ఒరిగేదేమీలేదు. గతంలో ముఖ్యమంత్రి, మంత్రులు దావోస్ వెళ్లడానికి అయిన ఖర్చు రూ.12కోట్ల 48లక్షల64వేలు. అంతఖర్చు పెట్టి అక్కడికి వెళ్లి అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, అరవిందో రియాలిటీ ఇన్ ఫ్రా లిమిటెడ్, గ్రీన్ కో గ్రూప్, సహా, మరోపరిశ్రమతో ఒప్పందాలు చేసుకున్నారు. ఆ నాలుగుకంపెనీల్లో ఒకటి విజయసాయిరెడ్డి వియ్యంకుడిది. మరొటి జగన్ రెడ్డి గతంలో ఎంపీ సీటు ఇచ్చిన వ్యక్తిది. ఇంకొటి ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఎప్పుడూ అందుబాటులో ఉండే అదానీకి చెందిన సంస్థ. ఇలాంటి పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవడానికి దావోస్ వరకు వెళ్లాల్సిన పనిలేదు. దానికోసం రూ.12కోట్ల ప్రజలసొమ్ము వృథాచేయ డం మరీదారుణం. గతంలో దావోస్ వెళ్లి, రాష్ట్రానికి ఎలాంటిపరిశ్రమలు తీసుకురాలేని ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పుడు డబ్బాలు కొట్టుకుంటున్న గ్లోబల్ సమ్మిట్ తో కూడా ఏపీకి ఎలాంటి ఉపయోగం ఉండదు. గ్లోబల్ సమ్మిట్ ను ప్రభుత్వం ఎంతప్రతిష్టాత్మకంగా నిర్వహిం చిందో చెప్పడానికి దానిపై సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలు, ప్రజల కామెంట్సే నిదర్శనం. గ్లోబల్ సమ్మిట్ ముగిశాక ఒక మీడియాప్రతినిధి మంత్రి అమర్ నాథ్ ను మొత్తం ఎన్నిపరిశ్రమలు ఒప్పందాలు చేసుకున్నాయి..ఎన్నివేలకోట్లు పెట్టుబడులు రాబోతున్నా యని అడిగితే, "నాకు తెలియదు. చెక్ చేసుకొని చెబుతాను" అని మంత్రిచెప్పడం విడ్డూరం. ఈ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ లో ఒప్పందాలు చేసుకున్న కంపెనీల్లో ఎన్ని ప్రముఖకంపెనీలు (జాతీయ, అంతర్జాతీయస్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు) ఉన్నాయో ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖామంత్రి చెప్పాలి. ఇండోసోలార్, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థలు రెండూ అనామక కంపెనీలే. రూ.లక్ష మూలధనంతో ప్రారంభమైన ఇండోసోలార్ సంస్థ, జగన్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంలో రెన్యుబుల్ ఎనర్జీరంగంలో రూ.76వేలకోట్ల పెట్టుబడి పెడుతుందని చెప్పారు. అది ఎలాసాధ్యమవుతుందో ముఖ్యమంత్రి, మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పాలి. ఇండోసోలార్, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థలు రెండూ జగన్మోహన్ రెడ్డి బినా మీలకు చెందినవే.

టీడీపీప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను తప్పుపట్టిన జగన్, ఇప్పుడు అనామక కంపెనీలతో విద్యుత్ ఉత్పత్తిఒప్పందాలు చేసుకోవడం ప్రజల్ని మోసగించడం కాదా?రాష్ట్రానికి కేవలం 11,448 మెగావాట్ల విద్యుత్ మాత్రమే అవసరమైనప్పుడు, వైసీపీప్రభు త్వం 2లక్షల మెగావాట్ల రెన్యుబుల్ ఎనర్జీ తయారీకోస ఒప్పందాలు ఎందుకు చేసుకుంది? ఎంత విద్యుత్ ఉత్పత్తిచేస్తారు..దానిలో ఎంత బయటిరాష్ట్రాలకు అమ్ముకుంటారు? సదరు సం స్థలు విద్యుత్ ఉత్పత్తికోసం వాటికి ఎంతభూమిని ప్రభుత్వం కేటాయించబోతోంది? ఎంతమొ త్తంలో ఇతరత్రా రాయితీలు కల్పించబోతోంది? విద్యుత్ ఒప్పందాలకు సంబంధించి గతప్రభు త్వం విద్యుత్ తయారీసంస్థలతో చేసుకున్న ఒప్పందాలను రద్దుచేయవద్దని ప్రతిపక్షాలు, కేంద్రప్రభుత్వం మొత్తుకున్నా వినకుండా జగన్ వాటిని రద్దు చేయడానికే సిద్ధమయ్యాడు. ముఖ్యమంత్రి ఏక పక్ష నిర్ణయంపై, ఆయాసంస్థలు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో చివ ర కు విధిలేక పాలకులు వెనక్కుతగ్గారు. గతప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను తప్పుపట్టిన జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం ఇప్పుడు అనామక కంపెనీలతో విద్యుత్ ఉత్పత్తి ఎలా చేయిస్తుందో, రాష్ట్ర అవసరాలు పోగా మిగులువిద్యుత్ ఉత్పత్తి ఎలా సాధిస్తుందన్నది అంతు చిక్కని ప్రశ్నలు. జగన్ హాయాంలో ఎఫ్ డీఐ ఆకర్షణలో రాష్ట్రం దేశంలోనే అట్టడుగు స్థానానికి చేరింది. నిరుద్యోగశాతంలో ఏపీ ఆఫ్రికాదేశాలతో పోటీపడుతోంది. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో నిరుద్యోగ శాతం 3.5శాతముంటే, ఇప్పుడు 13.5శాతానికి చేరింది. టీడీపీప్రభుత్వంతో పోలిస్తే, ఎఫ్ డీఐ (ఫారెన్ డెవలప్ మెంట్ ఇన్వెస్ట్ మెంట్స్) ఆకర్షణలో కూ డా జగన్ సర్కార్ వెనుకబడింది. దేశంలోని మిగతారాష్ట్రాలతో పోలిస్తే, అట్టడుగు స్థానంలో ఏపీఉందని చెప్పడానికి సిగ్గుపడుతున్నాం. జార?ండ్ , కేరళకంటే దిగువన ఆంధ్రప్రదేశ్ ఉంది. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో నిరుద్యోగశాతం 3.5ఉంటే, ఇప్పుడు 13.5శాతానికి చేరింది. నిరుద్యోగరేటులో రాష్ట్రం ఆఫ్రికాదేశాలతో (30శాతం నిరుద్యోగ రేటు) పోటీపడేలా జగన్ అండ్ కో పని చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల పారిశ్రామికవేత్తల సమ్మిట్ నిర్వహిస్తే, దానిలో 18,643ఎంవోయూలు చేసుకుంది. తద్వారా ఆరాష్ట్రానికి రూ.33 లక్షలకోట్ల పెట్టుబ డులు, దాదాపు 93 లక్షలమందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విశాఖ గ్లోబల్ సమ్మిట్ లో జగన్ ప్రభు త్వం 378ఎంవోయూలు చేసుకుంటే, 13లక్షలకోట్ల పెట్టుబడులు, 6లక్షల ఉద్యోగాలు వస్తాయని చెబు తోంది. పెట్టుబడులుఎలావస్తాయో, ఉద్యోగ ఉపాధి అవకా శాలు ఎలా లభిస్తాయనే ప్రశ్నలకు ప్రభుత్వం వద్దే సమాధానం లేదు. పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన, రాష్ట్రంలోని వనరుల లభ్యత వంటి వాటిపై ఈప్రభుత్వానికి అవగాహన లేదని అర్థమవుతోంది.

# స్మార్ట్ మీటర్లతో రైతుల మెడకు ఉరితాళ్లు



కిమిడి కళావెంకట్రావు
విద్యుత్ శాఖ మాజీ మంత్రి

మాకు స్మార్ట్ మీటర్లు పెట్టండని రైతులే మ్యాండేటరి పత్రాలు ఇచ్చారని జగన్ రెడ్డిఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరి విజయా నంద్‌తో అసత్యం చెప్పించారు. అంగీకార పత్రాలు ఇవ్వకుంటే సంక్షేమ పథకాలు నిలిపేస్తామని బెదిరించి రైతుల దగ్గర తీసుకున్నమాట వాస్తవం కాదా? రూ.12 వేలు ఖరీదు చేసే ఒక్కో స్మార్ట్ మీటర్ ను రూ.30 వేలు పెట్టి కొని రూ.3000 కోట్ల భారీ కుంభకోణానికి షిర్డీ సాయి ఎలక్ట్రికల్ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టారు. షిర్డీ సాయి అవినాష్ రెడ్డికి బినామీ కాదా? మహారాష్ట్ర మీటర్ ప్రాజెక్టు రేటు కన్నా ఏపీ మీటర్ టెండర్ రేటు మూడు రెట్లు అధికంగా ఉన్నదని విజయానంద్ గారు లేఖ రాయలేదా? షిరిడీసాయి, అదానీ లాంటి సంస్థలకు భారీ లబ్ధి చేకూర్చి డిస్కంలకు నష్టం కలిగించే చర్య కాదా?. విద్యుత్ పంపిణీలో స్థూల సాంకేతిక, వాణిజ్య నష్టాలు 15 శాతం కంటే ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం స్మార్ట్ మీటర్లు అమలు చేయాలని కేంద్రం రాష్ట్రాల్ని కోరింది. స్మార్ట్ మీటర్లు, ఫీడర్లు విభజన, కొత్త ఫీడర్ల ఏర్పాటు, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో భూగర్భ లైన్లు ఏర్పాటు ద్వారా 2024-25 నాటికి పంపిణీ నష్టాలు 12-15 శాతం తగ్గించాలన్నదే స్మార్ట్ మీటర్లు ప్రధాన లక్ష్యం. దీన్ని అమలు చేసే అధికారాన్ని కేంద్రం ఆయా రాష్ట్రాల డిస్కంల విచక్షణకు వదిలిపెట్టింది గాని, తప్పనిసరి చేయలేదు. అందువల్లనే తెలంగాణ స్మార్ట్ మీటర్లు ను చేపట్టలేదు. అలాగే దేశంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 36 ఉండగా, అందులో 20 రాష్ట్రాలు స్మార్ట్ మీటర్లు ను చేపట్టలేదు. %ఊ్రా%లో 2021-22 నాటికే మూడు డిస్కంల సరఫరా నష్టాలు 5-6 శాతానికి మించి లేకపోయినా స్మార్ట్ మీటర్లు ఎందుకు పెడుతున్నారు? కుంభకోణం కోసం కాదా? ఫీడర్ స్థాయిలోనే ఎంత వ్యవసాయ విద్యుత్ ఎంత? ఖర్చవు తుందో తెలుసుకోగలినప్పుడు అతి భారీ ఖర్చుతో స్మార్ట్ మీటర్లు పెట్టి ఒక్కో రైతు ఎంత వాడుతున్నారో తెలుసుకోవాల్సిన అవసరం ఏంటి? మీరు చెబుతున్నవి కరెక్టు అయితే ప్రయాస్ రిపోర్టు ఎందుకు పబ్లిక్ డొమైన్ లో పెట్టడం లేదు?

ఇప్పటికే రూ.55 వేల కోట్లు విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. రేపు ఏప్రిల్ 1 నుండి మరో రూ.3,081 కోట్ల భారాలు మోపబోతున్నారు. స్మార్ట్ మీటర్ల ఖర్చు వేల కోట్లు కూడా రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతారుగానీ, జగన్ రెడ్డి భరించారు. మీటర్ల కోసం వినియోగదారులపైన భారం మోపమనేది అబద్ధం. సున్నా వడ్డీ రైతు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చి వేయలేదు. రైతులే ముందుగా బ్యాంకులకు చెల్లిస్తున్నారు. రేపు మోటార్లకు మీటర్లు పెడితే రైతులు మరింత మునిగిపోతారు. కాబట్టి వ్యవసాయ మోటార్లకు మీటర్లను బిగించడాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.

చైతన్యరథం

https://www.telugudesam.org/



"విశాఖలో నిర్వహించింది గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ కాదు. ముఖ్యమంత్రికి లోకల్ ఫేక్ సమ్మిట్. సంతకాలు, పత్రాలు, పేర్లు లేకుండా చీకటి ఎంఓయూలు చేశారు."

– నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

## మృతి చెందిన రైతుల కుటుంబాలకు టీడీపీ సాయం



పెద్దారవీడు మండలంలోని మద్దిగిరి గ్రామంలో మార్కెట్‌కు వెళ్లి దారిలో మద్దిగిరి గ్రామానికి చెందిన పూలరాశి చిన్న హనుమంతు, కురువ చిన్న బసవ రైతులిద్దరు యాక్సిడెంట్ ప్రమాదంలో మృతి చెందడం వల్ల వారి కుటుంబాలకు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులకు ఓదార్పు ధైర్యం చెప్పారు. అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బసిరెడ్డి ఈరన్న, దశరథ రాముడు, బాషు, టీడీపీ సభ్యులు కురువ కృష్ణ, గ్రామ నాయకులు...

## రాజుల పాలనతో గిరిజనాభివృద్ధి కుంటుపడింది



75 ఏళ్ల రాజకీయ చరిత్రలో కురుపాం నియోజకవర్గంలో వివిధ రాజుల పాలనతో గిరిజనాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ...

## జోరుగా ఎన్నికల ప్రచారం



43వ వార్డు పరిధిలో ఇందిరా గాంధీ నగర్ ... పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులకు ... మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 43వ వార్డు టీడీపీ ఇన్ ఛార్జ్ ... తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థిని బలపరచండి

పెద్దకడుబూరు మండల పరిధిలోని ... రంగాపురం గ్రామాల్లో మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి బలపరిచి, వైసీపీని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల్లో పట్టభద్రులను కలిసి టీడీపీ అభ్యర్థిని ఎమ్మెల్సీగా బలపరచాలని కోరారు. యువతను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తు టీడీపీపై ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో



మండల అధ్యక్షులు బసిరెడ్డి ఈరన్న, టీడీపీ నాయకులు దశరథ రాముడు, వీరేష్ గౌడ్, అంజి పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుకు ఘన స్వాగతం.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఒంగోలు వెళుతూ మార్గమధ్యంలో కావలి ... ఎమ్మెల్సీ ... ఆయనకు ఘన స్వాగతం లభించింది. ... పూలమాలలు వేసి ... స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అచ్చెన్నాయుడు తో సెల్ఫీలకు పోటీపడ్డారు. తెలుగుదేశం పార్టీకి ... ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిని గెలిపించాలని ఆకాంక్షించారు. తదుపరి అందరూ కలిసి ఒంగోలు బయలుదేరి వెళ్లారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కార సాధకుడు వేపాడ చిరంజీవిరావు

పట్టభద్రులు, నిరుద్యోగులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ... వేపాడ చిరంజీవిరావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం ... అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ... తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి గెలిపించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రులకు ... విజ్ఞప్తి చేశారు. ... పట్టభద్రులకు, నిరుద్యోగులకు ... ఉత్తరాంధ్రకు అవసరమని అన్నారు.

## షబ్-ఎ-బరాత్ శుభాకాంక్షలు తెలిపిన పి.తిక్క రెడ్డి



మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాలకుర్తి తిక్క రెడ్డి ముస్లిం సోదరులందరికీ షబ్-ఎ-బరాత్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. షబ్-ఎ-బరాత్ ముస్లిం సమాజం ప్రధాన పండుగలలో ఒకటి. ఇది ఆరాధన రాత్రి. ప్రతి సంవత్సరం షాబాన్ 14వ తేదీన సూర్యాస్తమయం తర్వాత షబ్-ఎ-బరాత్ రాత్రి ప్రారంభమవుతుంది. షబ్-ఎ-బరాత్ అంటే షబ్ అంటే రాత్రి బరాత్ అంటే అమాయకత్వం. ... ప్రార్థనలు చేస్తారు. ... అల్లా ఆరాధించే రోజు అని వివరించారు.

# టిడిపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

వైసీపీ ప్రభుత్వం మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ ... మంగళవారం ... తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు అధికంగా జరుగుతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, మహిళా దినోత్సవం కూడా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళా దినోత్సవం కూడా నిర్వహించలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ... తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

సౌందర్య సాధనాలతో తాత్కాలికంగా అందం పెరిగేది వాస్తవమే కానీ, వాడకం మితిమీరితే చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నవాళ్లం అవుతాం. వీటి తయారీలో ఉపయోగించే రసాయనాలు ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి.



# ఆన్‌లైన్‌లో చూసి రూ.60లక్షల ప్యాకేజీ

లాక్‌డౌన్ చాలామంది జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. అయితే చాలామంది లాక్‌డౌన్‌ను అవకాశంగా మలుచుకుని లక్ష్యాన్ని సాధించారు. అలాంటి వారే గుంటూరుకు చెందిన రాపూరి పూజిత కూడా. యూట్యూబ్‌లో పాఠాలు విని గూగుల్‌లో రూ.60 లక్షల ప్యాకేజీని సొంతం చేసుకుంది. ఆమె విజయంపై మాట్లాడుతూ 'బీటెక్ మొదటి సంవత్సరంలో లాక్‌డౌన్ మొదలైంది. దాంతో కళాశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేకుండా పోయింది. కాలేజ్ వాళ్లు ఆన్‌లైన్లో చెప్పే పాఠాలు వినడాన్ని, ఆన్‌లైన్ క్లాసులు అర్థం కాకపోతే యూట్యూబ్ వీడియోలు చూసి కోడింగ్‌పై పట్టు సాధించా. ఏ సాఫ్ట్‌వేర్ కంపెనీ అయినా కోడింగ్ నుంచే ఎక్కువ ప్రశ్నలు సంధిస్తుంది కాబట్టి దానిపై పట్టుకోసం చాలా వెబ్‌సైట్లు చూసేదాన్ని. ఖాళీ సమయాల్లో ఉద్యోగం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకున్నా. రోజులో సగం సమయం ఆన్‌లైన్ క్లాసులు వింటే, మిగతా సమయంలో ఆన్‌లైన్‌లో సొంతంగా నేర్చుకునేదాన్ని. నాకు నేనే పరీక్ష పెట్టుకునేదాన్ని. ఎక్కడ తప్పులు చేస్తున్నానో తెలుసుకునే దాన్ని. లీట్‌కోడ్, కోడ్ షెఫ్, హ్యాకర్‌ర్యాంక్, ప్రోగ్రామింగ్ నేర్చుకోవడం వంటి సైట్లలో కోడింగ్, ఇతర అంశాలు బాగా ఉంటాయి. టైం మేనేజ్‌మెంట్ నేర్చుకొని ఆన్‌లైన్ అసెస్‌మెంట్లు, ఇంటర్వ్యూలు సాధన చేశా. తరచూ మాక్ ఇంటర్వ్యూలకు హాజరయ్యేదాన్ని. ఆన్‌లైన్‌లో సీనియర్లతో మాట్లాడి వాళ్ల అనుభవాలు తెలుసుకునేదాన్ని' అని చెప్పుకొచ్చింది.

**వాస్తవాలు**

గూగుల్, అడోబ్, అమెజాన్ సంస్థల్లో కొలువులు సాధించడం సంతోషంగా అనిపించింది. కానీ అమెజాన్, అడోబ్ కంపెనీల్లో వార్షిక ప్యాకేజ్ రూ.45 లక్షలు ఉండటంతో రూ.60 లక్షల ప్యాకేజ్‌తో గూగుల్ అవకాశాన్ని ఎంచుకున్నా. ఉద్యోగంలో బాగా గుర్తింపు పెట్టి తప్పకున్న ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేయాలనేది నా లక్ష్యం.

- రాపూరి పూజిత





**ప్రశ్న సమాధానం**

## ప్రీ మెచ్యూర్ డెలివరీకి కారణాలివే..

మన చుట్టుపక్కల, మన ఇళ్లలోనో ఎక్కడ చిన్న ప్రసవం అయ్యిందంటే ఎక్కువగా ప్రీ మెచ్యూర్ డెలివరీలే అవుతున్నాయి. అయితే దీనికి సంబంధించి ఆందోళనను ఎదుర్కొనే గర్భిణుల్లో నెలలు నిండకుండానే ప్రసవాలు జరిగే ప్రమాదముందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకుల అధ్యయనంలో తేలింది. డెలివరీకి గర్భిణి మానసిక స్థితి కచ్చితంగా ప్రభావితం చేస్తుందని వారు స్పష్టం చేశారు. 'పలువురిలో ఒకరు ఆందోళనను ఎదుర్కొంటారు. ప్రసవ సమయంలో తీవ్ర ప్రభావం చూపించవచ్చు. అమెరికాలోని డెన్వర్, లాస్ ఏంజెలెస్ ప్రాంతాల్లో మొత్తం 196 మంది గర్భిణులపై అధ్యయనాన్ని నిర్వహించాం. వీరిలో కొని, మూడో త్రైమాసికాల్లో ఆందోళన స్థాయిలను పరిశీలించాం' అని పరిశోధకులు స్పష్టం చేశారు.

## కొత్తిమీర అన్నం వెజిటేరియన్స్‌కి స్పెషల్

కొత్తిమీర అన్నం వెజ్ బిర్యానీలాంటి ఆహారం. ఇది ఎంతో రుచికరంగా ఉండటంతోపాటు ఆరోగ్యానికి ఎంతో మంచిది. బియ్యంతోపాటు కొత్తిమీర, టమోటాలు, ఇతర పదార్థాలతో తయారుచేసే ఈ రెసిపీలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పైగా దీని తయారీ విధానం చాలా సులభం కావడంతో తక్కువ సమయంలోనే ముగించుకోవచ్చు. ముఖ్యంగా వెజిటేరియన్స్ వాళ్లకైతే ఈ భోజనం ఎంతో శ్రేయస్కరం. మరి దీని తయారీకి కావాల్సిన పదార్థాలు

**హెల్తీ ఫుడ్**

రెండు కప్పుల బియ్యం
ఒక పెద్ద కట్ట కొత్తిమీర
4 లేదా 6 పచ్చిమిర్చి
కొద్దిగా అల్లం
ఆరు రెబ్బలు వెల్లుల్లి
2 లేదా 3 టమోటాలు
తగినంత ఉప్పు
2 టీ స్పూన్స్ నెయ్యి
6 లేదా 7 లవంగాలు
2 లేదా 3 యాలక్కాయలు
2 ముక్కలు దాల్చిన చెక్క



**హెల్త్ టిప్స్**

## కాబోయే అమ్మలూ ఆహార జాగ్రత్తలు తప్పనిసరి

సాధారణంగా గర్భం దాల్చాక పోషకాహారం మీద దృష్టి పెడుతుంటారు. కానీ వాస్తవానికి ముందే అంటే అండం విడుదలై ఫలదీకరణం చెందిన మొదటి 15 రోజుల్లోనే బిడ్డ శరీర నిర్మాణానికి సంబంధించిన బ్లూప్రింట్ మొత్తం తయారవుతుంది. అంటే ముందు నుంచే బరువు, ఆహారం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే కాబోయే అమ్మ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బిడ్డ ఎదుగుదలకూ పోషకాలను అందించగలదు. అంతేకాదు, తన శరీరంలో శక్తి నిల్వలు పెంచుకోవడమూ చాలా అవసరం. బీఎంఐ 18 కంటే తక్కువగా ఉన్నప్పుడు చాలా తక్కువ బరువుగా నిర్ధారిస్తారు. కాబట్టి గర్భం దాల్చాలనుకునే మహిళ ఎత్తుకు తగిన బరువు ఉండాలి. ఇలాంటివాళ్లు తమ ఆహారంలో మాంసకృత్తులు, ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు, జింక్, ఒమేగా-3 కొవ్వులు తీసుకోవాలి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"కొన్ని నెలల నుంచి మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూనిటీ కండిషన్‌కు చికిత్స తీసుకుంటున్నా. నా జీవితంలో అటు మానసికంగా, ఇటు శారీరకంగా మంచి, చెడు రోజులను చూశాను. అలాంటి పరిస్థితులను ఇంకొక్క రోజు కూడా భరించలేనేమో అనుకున్న సందర్భాలూ ఉన్నాయి" - సమంత







**35**

శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్ 35వ చిత్రం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

## మానసిక ఆరోగ్యానికి చికిత్స తీసుకున్నా..

"నాకు అంతులేని సమస్యలున్నాయి. తీవ్ర ఒత్తిడికి గురవుతుంటా. ఒక్కోసారి ప్రతి చిన్నదానికీ ఆవేశానికి లోనవుతా. దాంతో, 'ఊరికే విసుక్కుంటుంది, మనుష్యుల్ని తప్పుగా అర్థం చేసుకుంది' అని చాలామంది అనుకుంటారు. నా పరిస్థితి గురించి చెప్పలేక మొదట్లో భయపడి ఊరుకునేదాన్ని. తర్వాత ఎంతో మంది మానసిక ఆరోగ్యంపై మాట్లాడటం మొదలుపెట్టారు. నేను నా సమస్యను ఎందుకు చెప్పకూడదనిపించింది. అందుకే ఇప్పుడు వెండితెరపైనా కూడా విప్పుతున్నా. పీరియడ్ వచ్చినప్పుడు డ్యాన్స్, ఫైట్ ఉంటే సరిగా చేయలేను. నేను ఎందుకు చేయలేకపోతున్నానో చిత్ర బృందానికి వివరిస్తుంటా. మానసిక ఆరోగ్యానికి చికిత్స తీసుకున్నా. సంగీతం కూడా నాకు ఉపశమనం కలిగిస్తుంది. బాగా ఇబ్బంది అయిన సందర్భంలో థెరపీ కోసం వెళతా. అయితే దాన్ని దాయాలని అనుకోను. దాచినప్పుడే మరింత ఒత్తిడి. మనలో చాలామంది ఇతరులు ఏమనుకుంటారో అని భయపడతారు. మనసు విప్పి మాట్లాడితే భారం తగ్గుతుంది"



## నా మాటలు వెనక్కి తీసుకోను..: మహా

టాలీవుడ్ దర్శకుడు వెంకటేశ్ మహా 'కేజీయఫ్' సినిమాను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై నెటిజన్లు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తన వ్యాఖ్యలపై మహా స్పందించారు. 'నేను తాజాగా చేసిన వ్యాఖ్యలు చాలా మందికి అభ్యంతరకరంగా అనిపించాయి. నేను ఇప్పటికీ ఆ మాటలను వెనక్కి తీసుకోవడంలేదు. కానీ, నేను మాట్లాడేటప్పుడు ఉపయోగించిన భాష సరైనది కాదని అంగీకరిస్తున్నాను. అలాంటి పదాలు వాడినందుకు క్షమించండి. నేను ఒక ఇండస్ట్రీని కించపరిచేందుకు అలా మాట్లాడలేదు. మొత్తం సినీపరిశ్రమను ఉద్దేశించి మాట్లాడాను. అన్ని రకాల సినిమాలను ఆదరించాలని చెప్పాలనే ప్రయత్నంలో ఆ వ్యాఖ్యలు చేశాను. ఇప్పటికీ వాటికే కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 4వ టెస్ట్ మ్యాచ్ మార్చి 9వ తేదీ నుంచి జరగనుంది.



## పాండ్యా అరుదైన రికార్డు.. దిగ్గజాలను దాటుకుని

హార్దిక్ పాండ్యా అరుదైన ఘనత సాధించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్స్‌ను సంపాదించుకున్న యంగెస్ట్ క్రికెటర్‌గా గుర్తింపు సాధించారు. ఈ ఘనతతో ప్రపంచంలోనే అతిచిన్న వయస్సుడైన క్రికెటర్‌గా రికార్డుకెక్కారు. పాండ్యా టెన్నిస్ దిగ్గజాలు రఫెల్ నాదల్, రోజర్ ఫెదరర్, ఎఫ్ 1 రేసింగ్ డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ వంటి దిగ్గజాల కంటే ఎక్కువ మంది ఫాలోవర్లను సంపాదించుకున్నారని హార్దిక్ ఈ రికార్డును క్రియేట్ చేశారు. ఇన్నేళ్లుగా నాకు మద్దతుగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని పాండ్యా సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు.

### ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

గుజరాత్ x ఆర్సీబీ
(రా.7.30 నుంచి)

# కొత్త చరిత్రకు 5 వికెట్ల దూరం బద్దలవ్వనున్న కుంబ్లే భారీ రికార్డ్




అహ్మదాబాద్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో, చివరి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. 4 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యంలో నిలిచింది. అహ్మదాబాద్‌లో సిరీస్‌ను చేజిక్కించుకోవడంతో పాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోకి ప్రవేశించాలని టీమిండియా కన్నేసింది. అయితే, ప్రస్తుతం అహ్మదాబాద్‌లో అందరి చూపు ఆర్ అశ్విన్‌పైనే నెలకొంది. అందుకు ప్రత్యేక కారణం ఉంది. భారత స్టార్ బౌలర్ అశ్విన్ నాలుగో టెస్టులో భారత గ్రేట్ బౌలర్ అనిల్ కుంబ్లే రికార్డును బద్దలు కొట్టగలడు. కుంబ్లే రికార్డును బద్దలు కొట్టాలంటే అశ్విన్ నాలుగో టెస్టులో కేవలం 5 వికెట్లు పడగొట్టాల్సి ఉంది. అశ్విన్ ఈ ఘనత సాధిస్తే టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా అవతరిస్తారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాపై అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన రికార్డు కుంబ్లే పేరిట ఉంది. ఆస్ట్రేలియాపై టెస్ట్ క్రికెట్‌లో అనిల్ కుంబ్లే 111 వికెట్లు పడగొట్టారు. అశ్విన్ 107 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నారు. వీరిద్దరూ మినహా మరే భారత బౌలర్ ఈ జట్టుపై 100 వికెట్లకు మించి తీయలేదు. ఇది కాకుండా, స్వదేశంలో టెస్ట్ క్రికెట్‌లో కుంబ్లే, అశ్విన్ ఇద్దరూ తలో 25 వికెట్లు తీసిన రికార్డును కలిగి ఉన్నారు. అహ్మదాబాద్‌లో ఆస్ట్రేలియాపై మరో 5 వికెట్లు తీసి అశ్విన్ కుంబ్లేను అధిగమిస్తారు.

చైతన్యరథం

# మహిళా .. నీకు వందనం



[illegible]



[illegible]



[illegible]

## తెలంగాణ అభివృద్ధిలో టిడిపి పాత్ర



[illegible]

[illegible]

## మధిర నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశం



[illegible]

[illegible]



[illegible]



[illegible]



[illegible]



[illegible]



[illegible]